batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

8 అక్టోబర్ 2026
గురువారం

## జిల్లా విద్యాశాఖాధికారిగా సాయాగౌడ్ బాధ్యతల స్వీకరణ



నిజామాబాద్ , బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి జిల్లా పరిషత్ సీఈవో సాయా గౌడ్ కు ఇంచార్జి బాధ్య తలు అప్పగించారు. డిఈవోగా పని చేస్తున్న అశోక్ కుమార్ సెలవులో వెళ్లిన విషయం తెల్సిందే. బుధవారం సాయాగౌడ్ డిఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు విద్యాశాఖాధికారులు ఆయనను కలిసి శుభాకాం క్షలు తెలిపారు. గతంలోనూ జడ్పీ సీఈవో ఇంచార్జి డిఈవోగా పని చేశారు.




## 183 నివాసాలకు

# అటవీశాఖ నోటీసులు

- పేదల గూళ్ళకు తాఖీదులతో కలకలం
- వారం రోజుల్లోపు వివరణ ఇవ్వాలని తాఖీదులు
- జిల్లా అటవీ శాఖాధికారిదే తుది నిర్ణయం

నిజామాబాద్ నగరంలోని పేదలు ఆక్రమించుకుని నిర్మించుకున్న ఇళ్ళకు అటవీ శాఖ నోటీసులు జారీ చేయడం కలకలం రేపింది. 2004 మొదలుకుని 2022 వరకు నిజామాబాద్ నార్త్ రేంజ్ పరిధిలో రిజర్వు ఫారెస్టు భూమిలో రేకుల షెడ్లు, పూరి గుడిసెలు నిర్మించుకున్న 183 మందికి అటవీ శాఖ నోటీసులు అందజేసింది. గత నాలుగు రోజులుగా నగరంలోని బాబాన్ సాహెబ్ పహడ్, దొడ్డికొమురయ్యకాలనీ, పెయింటర్స్ కాలనీలో ఇళ్ళు నిర్మించుకున్న వారికి అటవీ శాఖ నోటీసులను అందజేయడం కలకలం రేపుతుంది.

నిజామాబాద్ , బతుకమ్మ

8 లో

నిజామాబాద్ నార్త్ రేంజ్ అటవీ అధికారులు సర్వే నంబర్ 1809 పరిధిలోని 8 ఎకరాల 24 గుంటల అటవీ రిజర్వు భూమిలో ఆక్రమణలు వెలిసినట్లు గుర్తించారు. ఇది వరకు చాలాసార్లు చెప్పినా పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని నోటీసులు జారీ చేయడం కలకలం రేపింది.నగర శివారులోని దొడ్డికొమురయ్య కాలనీ, బాబాన్ సాహెబ్ పహాడ్, పెయింటర్స్ కాలనీలో గత ఉమ్మడి రాష్ట్రంలో పేదలకు ముఖ్యంగా ఇళ్ళు లేని నిరుపేదలకు నివాస స్థలాలను కేటాయించారు. బీడీ కార్మికులకు, దడువాయి కార్మికులకు, హమాలీలకు, చాటావర్కర్లకు, డ్రైవర్లకుచ, పెయింటర్స్ కు చాలా మందికి 2004 నుంచి పట్టాలు ఇచ్చారు. అయితే అక్కడ రెవెన్యూ భూమిలో పట్టాలను కేటాయించారు. వాటిలో చాలామట్టుకు ఆనాడు హౌజింగ్ బోర్డు ద్వారా రాజీవ్ గృహ కల్ప సముదాయాలతో పాటు వ్యక్తిగత ఇళ్ళ నిర్మాణాలు జరిగాయి.

### మోదీ 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానం..

# కీలక అధ్యాయం

### బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్

2 లో



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజ్యాంగబద్ధ ప్రజాప్రతినిధిగా ప్రజాజీవితంలో విజయవంతంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ అధ్యక్షతన పాత గంజి ప్రాంగణంలో నిర్వహించిన "వికసిత్ భారత్" సభకు భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, ప్రజలు తరలివచ్చారు. సభ అనంతరం పాత గంజి నుంచి శివాజీ చౌక్ వరకు భారీ సేవా జ్యోతి కలశ యాత్ర?బైక్ ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ 25 ఏళ్ల పరిపాలనా ప్రస్థానం భారతదేశ రాజకీయ చరిత్రలో ఒక నవశకానికి నాంది పలికిందని కొనియాడారు. జీవితంలో ఎన్నడూ బ్యాంకు గుమ్మం తొక్కని కోట్లాది మంది నిరుపేదలకు జన్ ధన్ ఖాతాలు తెరిపించి దేశ ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములను చేశారు. కట్టెల పొయ్యి పొగతో అనారోగ్యం బారిన పడుతున్న కోట్లాది మంది పేద తల్లులు, అక్కాచెల్లెళ్లకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. పీఎం ఆవాస్ యోజన, ద్వారా ప్రతి పేదవాడి సొంతింటి కలను నిజం చేయడంతో పాటు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా నేరుగా అన్నదాతల ఖాతాల్లో పెట్టుబడి సాయాన్ని జమ చేస్తున్నారు.

– నిజామాబాద్ సిటీ, బతుకమ్మ

## వీడీసీ రుగ్మతకు అడ్డుకట్ట అవసరం

### రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ జి.నిరంజన్



8 లో

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఉమెన్ కళాశాలలో సైబర్ క్రైమ్ అవగాహన

### పోలీస్ కమిషనర్ సాయిచైతన్య

నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలు, ముఖ్యంగా విద్యార్థి నులు అప్రమత్తంగా ఉండేలా ప్రత్యేక అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. నిజా మాబాద్ జిల్లా కాకతీయ ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఫర్ ఉమెన్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యతిథిగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పాల్గొని విద్యార్థినులకు సైబర్ నేరాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.

– నిజామాబాద్ క్రైం, బతుకమ్మ

2 లో




# ఈసీ తీరుపై విపక్షాల విమర్శలు

### ఇండియా కూటమి ఆధ్వర్యంలో జ్ఞానేశ్ కుమార్ దిష్టి బొమ్మ దహనం

కేంద్ర ఎన్నికల కమిషనర్ బీజేపీ ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి అన్నారు. ఏఐసీసీ,పీసీసీ ఆదేశాల మేరకు ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి అధ్యక్షతన కేంద్ర ఎన్నికల సంఘం

– నిజామాబాద్ సిటీ, బతుకమ్మ

2 లో



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న నేపథ్యంలో సైబర్ నేరాలు కూడా రోజురోజుకూ కొత్త రూపాల్లో జరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండటం ద్వారా అనేక మోసాలను నివారించవచ్చని తెలిపారు. సైబర్ నేరగాళ్లు ప్రజల అత్యాశ, భయం, అత్యవసర పరిస్థితులు, ఉద్యోగాల అవసరం వంటి అంశాలను ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. ప్రధానంగా ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్, సోషల్ మీడియా ఫేక్ ప్రొఫైల్ ఫ్రాడ్, డీప్‌ఫేక్ ఫ్రాడ్, పార్ట్‌టైమ్ జాబ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఆన్‌లైన్ షాపింగ్ ఫ్రాడ్ తదితర సైబర్ మోసాల తీరును విద్యార్థినులకు వివరించారు. ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ విషయంలో అధిక లాభాలు వస్తాయని నమ్మించి నకిలీ యాప్‌లు, వాట్సాప్/టెలిగ్రామ్ గ్రూపుల ద్వారా పెట్టుబడులు పెట్టించి భారీ మొత్తంలో డబ్బులు దోచుకుంటున్నారని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపించే పెట్టుబడి లింకులు, యాప్‌లను నమ్మవద్దని సూచించారు.

డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ లో పోలీస్, సిబిఐ, కస్టమ్స్ తదితర ప్రభుత్వ సంస్థల అధికారులుగా నకిలీ వీడియో కాల్స్ చేసి కేసుల్లో ఇరుక్కున్నారని భయపెట్టి డబ్బులు బదిలీ చేయించుకుంటారని తెలిపారు. ఏ ప్రభుత్వ సంస్థ కూడా వీడియో కాల్ ద్వారా డిజిటల్ అరెస్ట్ చేసి డబ్బులు చెల్లించాలని ఆదేశించదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంతో పాటు, సురక్షితమైన డిజిటల్ వినియోగం, వ్యక్తిగత సమాచార రక్షణ, ఆన్‌లైన్ లావాదేవీలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ సంబంధించినటువంటి వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసిపి ప్రకాష్ యాదవ్ కాకతీయ, ఇన్స్టిట్యూట్స్ డైరెక్టర్ రజనీకాంత్, నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సిఐ శ్రీముఖి, పాషా, మాక్లూర్ ఎస్సై అనిల్ రెడ్డి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మద్నూర్‌లో వరుస ఇళ్ల చోరీ కేసుల ఛేదన




### ఇద్దరి అరెస్ట్ . . .
### బంగారం, వెండి, నగదు స్వాధీనం
### విలేకరుల సమావేశంలో సిఐ రవికుమార్

బిచ్కుంద, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా మద్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకే రాత్రి జరిగిన వరుస ఇళ్ల చోరీ కేసులను పోలీసులు ఛేదించి, ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి చోరీకి గురైన బంగారం, వెండి సహా నగదు, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు బిచ్కుంద సీఐ రవికుమార్ తెలిపారు. ఈ నెల 4న రాత్రి మద్నూర్ గ్రామంలో ఒక ఇంటిలో, మేనూర్ గ్రామంలోని మూడు ఇళ్లలో దుండగులు చొరబడి బంగారం, వెండి, నగదును అపహరించారు. ఈ ఘటనలపై మద్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సిఐ తెలిపారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి పర్యవేక్షణలో బిచ్కుంద సీఐ రవికుమార్, మద్నూర్ ఎస్ఐ మోహన్ రెడ్డి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తును ముమ్మరం చేసినట్లు తెలిపారు. దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలను విశ్లేషించి చోరీలకు పాల్పడిన వారిని మహారాష్ట్రలోని బస్మత్ ప్రాంతానికి చెందిన గుండెవర్ కరణ్, శైలేష్ బాలు పవర్ ఆలియాస్ బాబా, రాహుల్ ఎల్లప్పగా గుర్తించారు. ఈ క్రమంలో మరోసారి చోరీ చేసేందుకు మద్నూర్ వైపు వస్తున్న గుండెవర్ కరణ్, శివ ఎల్లప్పలను 7న మద్నూర్ శివారులోని మిర్జాపూర్



హనుమాన్ ఆలయం వద్ద పోలీసులు చాకచక్యంగా పట్టుకుని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.1,100 నగదు, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ చేసిన నిందితులను విచారించగా, గతంలో చోరీ చేసిన బంగారం, వెండిని మహారాష్ట్రకు చెందిన మంగేష్, నౌషాద్, రైస్ అనే వ్యక్తులకు విక్రయించినట్లు వెల్లడించారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఆయా వ్యక్తుల వద్ద నుంచి చోరీకి గురైన 10 తులాల బంగారు ఆభరణాల, 50 తులాల వెండి ఆభరణాలు, రూ.1,100 నగదు, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించి నిందితులను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన మద్నూర్ ఎస్ఐ మోహనరెడ్డి తో పాటు మద్నూర్ కానిస్టేబుళ్లు విఠల్, విష్ణు, సీసీఎస్ కానిస్టేబుళ్లు గణపతి, రాజేందర్, శ్రీనివాస్, లక్ష్మీకాంత్, రవిలను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు.

# ఈసీ తీరుపై విపక్షాల విమర్శలు





కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ని తక్షణమే రాజీనామా చేయాలని బుధవారం నిజామాబాద్ లోని ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించి అనంతరం జ్ఞానేశ్ కుమార్ దిష్టి బొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో 13 కోట్లకు పైగా ఓట్లనీ తొలగించారని, రాష్ట్రంలో దాదాపు 90 లక్షలు పైగా, జిల్లాలో అర్బన్లో దాదాపు 80 వేలకు పైగా ఓట్లు తొలగించారని బీజేపీ ప్రభుత్వానికి అనుకూలం గా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని అణిచివేసే విధంగా ఈ ఎన్నికల కమిషనర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.మా పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వానికి సీఈసీకి వ్యతిరేకంగా కొట్లాడితే అరెస్టు చేయడం చాలా బాధాకరమన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రిగా, రాష్ట్రంలో మరోసారి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ సారథ్యంలో మరోసారి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ ప్రోగ్రాం పూర్తిగా కేంద్రానికి అనుకూలంగా ఉందని, జిల్లాలో పీసీసీ ఆదేశాల మేరకు మండల కేంద్రాల్లో ఇండియా కూటమి ఆధ్వర్యంలో ధర్నాలు, దిష్టి బొమ్మలు దహన కార్యక్రమాలు చేశారన్నారు. ముమ్మందు గ్రామ స్థాయిలో ఇలాంటి ఆందోళనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీనామా చేసేంత వరకు ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ జ్ఞానేష్ కుమార్ ను సమర్థిస్తున్న నిజామాబాద్ బీజేపీ అజ్ఞాన బీజేపీ నాయకులు ఎంపీ, ఎమ్మెల్యే లు విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని, అలాగే బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేశ్ ఇటీవల మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు కుక్కలు అని సంబోధించడం జరిగిందని, దినేష్ కులాచారి ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని, మీలాగా అధికారం కోసం పాకులాడుతూ గుంట నక్కల్లాగా పార్టీలను మార్చే నీచ సంస్కృతి మాది కాదు అని అన్నారు. దేశాన్ని రక్షించడంలో గాని, దేశ ప్రజల ఓట్లను రక్షించడంలో గాని కాంగ్రెస్ నాయకులు కాపలా కుక్కల లాగా ఉంటారని, దేశ ప్రజలకు విశ్వాసాన్ని చూపడంలో కూడా కుక్కకు ఉన్న విశ్వాసాన్ని, నమ్మకాన్ని, ప్రేమ మేము చూపుతామని, మరొకసారి కాంగ్రెస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే మీరు రోడ్డుపై తిరిగే సమయంలో కుక్కలు అంటే గ్రామ సింహాలే కదా ఆ గ్రామ సింహాలే సింహాలై మీపై తిరగబడి మీ పిక్కలని బొక్కలను ఊడగొట్టి రోడ్లపై పరిగెత్తిస్తామని అన్నారు. దేశ ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తే మీ బీజేపీ నాయకుల ఇండ్లను కాంగ్రెస్ ముట్టడి చేస్తుందని, ఇప్పటికైనా దినేష్ కులాచారి అహంకారపు మాటలు మానుకోవాలని, స్థాయిని మరిచి బుద్ధిలేని మందబుద్ధుడిలా మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు. సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే పద్ధతుల్లో ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అర్హులైన ఓటర్లను దేశవ్యాప్తంగా 13 1/2 కోట్ల ఓట్లను తొలగించటం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపు కార్డులను పరిగణలోకి తీసుకోకుండా ఓటర్లను తొలగించే పద్ధతుల్లో ఎన్నికల ప్రధాన కమిషనర్ నిర్ణయించటం పూర్తిగా బిజెపి నరేంద్ర మోడీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఇది రాజ్యాంగ వ్యతిరేక చర్యని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, సీపీఐ ఏంఎల్ మాస్ లైన్ అర్బన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి రాములు,నగర మేయర్ ఉమారాణి, కల్లుగీత కార్మిక చైర్మన్ శేఖర్ గౌడ్,నూడా చైర్మన్ కేశ వేణు, వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, మాజీ ఎమ్మెల్సీలు అరికెల నర్సారెడ్డి, ఆకుల లలిత , ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ రెడ్డి , నాయకులు, నగర కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానం.. కీలక అధ్యాయం



గతంలో ఉగ్రవాదులు దాడులు చేస్తే శాంతి చర్చల పేరిట కాలయాపన చేసేవారని కానీ నేడు మోదీ నాయకత్వంలో సరిహద్దులు దాటి సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ ఎయిర్ స్ట్రైక్స్‌తో ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టిన బలమైన సైనిక సత్తాను ప్రపంచానికి చాటామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, రాష్ట్రంలో ఎటువంటి అవినీతి లేని పారదర్శక డబుల్ ఇంజిన్ పాలన తీసుకురావడానికి ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్,సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్, మంత్రంతో దేశాన్ని ప్రపంచ అగ్రపీఠం వైపు నడిపిస్తున్న మోదీ కి సారంగాపూర్ ఆంజనేయ స్వామి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే ఏ నాయకుడికి సాధ్యం కాని రీతిలో అలుపెరుగని ప్రజాసేవ చేస్తున్న ఏకైక కర్మయోగి నరేంద్ర మోదీ అన్నారు. దీపావళి వంటి పండుగలను సైతం స్వంత కుటుంబంతో కాకుండా దేశ సరిహద్దుల్లో కాపలా కాసే సైనికుల మధ్య గడుపుతూ 140 కోట్ల భారతీయుల రక్షణ, క్షేమం కోసం రోజుకు 18 గంటలకు పైగా నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ప్రపంచస్థాయి ఎక్స్ ప్రెస్, అత్యాధునిక అంతర్జాతీ య విమానాశ్రయాలు, స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన వందే భారత్, రైళ్లు నవభారత అభివృద్ధి వేగానికి అద్దం పడుతున్నాయని చెప్పారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ప్రాంతీయ రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారుల విస్తరణను మోదీ శరవేగంగా పూర్తి చేయిస్తున్నారని కొనియాడారు. 2047 నాటికి భారతదేశాన్ని సంపూర్ణ అగ్రరాజ్యంగా మార్చడమే లక్ష్యంగా మోదీ వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తున్నారని, స్వయం సమృద్ధ, స్వావలంబన కలిగిన దేశ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాము లు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గద్దె భూమన్న, గంగాధర్, భారత్ రెడ్డి, నాగొల్ల లక్ష్మి నారాయణ, నిమ్మల శ్రీనివాస్, ప్రమోద్ కుమార్, జ్యోతి, న్యాలం రాజు, రాంచందర్, సురేందర్, బొబ్బిలి వేణు, విజయ్ కృష్ణ, ఓం సింగ్, పిల్లి శ్రీకాంత్, వంశీ గౌడ్, జిల్లా పదాధికారులు, కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, బిజేవైయం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తగ్గేల్లి మంజీరలో ఇసుక అక్రమ రవాణా

### సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్,సీపీకి గ్రామస్తుల విజ్ఞప్తి





సాలూరా, బతుకమ్మ :సాలూర మండలం తగ్గేల్లి ప్రాంతంలోని మంజీర నది నుంచి ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇటీవల ఇసుక అక్రమ రవాణా విషయంలో వసూళ్లకు సంబంధించిన ఆరోపణలు,అధికారికి రూ. 25 వేల మామూళ్లు అంటూ వచ్చిన వార్తలపై స్థానికంగా చర్చ జరుగుతోంది. ఈ వ్యవహారంపై ఎమ్మెల్యే సైతం సీరియస్‌గా స్పందించినట్లు గ్రామస్తులు చెబుతున్నారు .అయితే ఈ పరిణామాల తర్వాత కూడా ఇసుక అక్రమ రవాణా ఆగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ రవాణా వెనుక ఎవరెవరి పాత్ర ఉందో సమగ్రంగా దర్యాప్తు చేసి, బాధ్యులుగా తేలిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, సీపీని గ్రామస్తులు కోరుతున్నారు. స్థానిక అధికారులపై నమ్మకం లేకపోవడంతో తమ సమస్యను చిత్ ఫోర్స్ దృష్టికి తీసుకెళ్లేందుకు గ్రామస్తులు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. మంజీర నుంచి జరుగుతున్న ఇసుక తరలింపుపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని వారు కోరుతున్నారు.ఇసుక అక్రమ రవాణా, వసూళ్లకు సంబంధించిన ఆరోపణలపై అధికారికంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

# ఆటపాటలతో అలరించిన పోలీస్ ఫ్యామిలీ మీట్





### పోలీసులకు కుటుంబాల సహకారమే కొండంత అండ కామారెడ్డి ఎస్పీ

కామారెడ్డి, బతుకమ్మ :పోలీసు ఉద్యోగం కేవలం ఉపాధి కోసం చేసేది కాదని, అది సమాజ రక్షణకు, ప్రజల భద్రతకు సంబంధించిన గురుతర బాధ్యత అని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పేర్కొన్నారు. నిరంతరం ఒత్తిడితో కూడిన విధి నిర్వహణలో ఉండే పోలీసులకు వారి భార్యాపిల్లలు, కుటుంబ సభ్యులు అందించే ప్రోత్సాహం, సహకారమే కొండంత ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుందని తెలిపారు. మంగళవారం రాత్రి కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయతను, అనుబంధాన్ని బలోపేతం చేసే ఉద్దేశంతో పోలీసు కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం, కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న హోంగార్డు స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు సిబ్బంది అందరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ వేడుకకు భారీగా హాజరయ్యారు.ఆప్యాయంగా పలకరించి.. యోగక్షేమాలు తెలుసుకొని..ఈ సమ్మేళనంలో ఎస్పీ రాజేష్ చంద్ర స్వయంగా పాల్గొని ప్రతీ పోలీసు కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరించారు. వారి కుటుంబ వివరాలు, పిల్లల చదువులు, ఆరోగ్యం ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. అధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు అందరూ ఒకే కుటుంబంగా కలిసి సమయం గడపడం ప్రతి ఒక్కరిలో ఉత్సాహాన్ని నింపింది.

. . . ఆటపాటలతో మారిన ప్రాంగణం.. డీజే పాటలకు ఎస్పీ నృత్యం!

పోలీస్ సిబ్బంది కుటుంబాల్లో మానసిక ఒత్తిడిని తగ్గించి ఆనందాన్ని నింపేందుకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా పోలీసులు, పోలీసుల కుటుంబ సభ్యులు బతుకమ్మ పాటలకు ఉత్సాహంగా కోలాటం, నృత్యాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన డీజే పాటలకు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కూడా స్వయంగా సిబ్బంది, వారి పిల్లలతో కలిసి డాన్స్ చేశారు. ఎస్పీ ఎంతో సాదాసీదాగా అందరితో కలసిపోవడంతో ప్రాంగణమంతా కోలాహలం నెలకొంది.

. . . పండుగల వేళా విధుల్లోనే ఉంటాం

ఈ సందర్భంగా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ "సమాజంలో ప్రజలందరూ పండుగలు, శుభకార్యాలు, వేడుకలను తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకుంటున్న సమయంలో కూడా పోలీసులు 24 గంటలూ విధుల్లోనే ఉంటారు. ప్రజల రక్షణ కోసం నిరంతరం అప్రమత్తంగా ఉంటూ తరచూ స్వసొంత కుటుంబాలకు దూరంగా ఉండాల్సి వస్తుంది. ఇలాంటి కష్టసమయంలో భార్య, పిల్లలు ఇచ్చే అండదండల వల్లే పోలీసులు తమ విధులను నిర్భయంగా, సమర్థవంతంగా నిర్వహించగలుగుతున్నారు" అని కొనియాడారు.

. . . పోలీసు కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యం:

పోలీసు కుటుంబాల సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లవేళలా అగ్రతాంబూలం ఇస్తుందని ఎస్పీ హామీ ఇచ్చారు. ముఖ్యంగా పోలీసు సిబ్బంది పిల్లల ఉన్నత విద్య, కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలు తక్షణమే తీసుకుంటామని తెలిపారు. ఇటువంటి ఆత్మీయ కలయికలు పోలీసు సిబ్బంది మధ్య వారి కుటుంబాల మధ్య మానవీయ సంబంధాలను మరింత బలోపేతం చేస్తాయని ఆయన స్పష్టం చేశారు.

# బ్రెస్ట్ క్యాన్సర్‌పై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలి

### నిజామాబాద్ మెడికవర్ హాస్పిటల్స్ గైనకాలజిస్ట్ డా. శరణ్య

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : బ్రెస్ట్ క్యాన్సర్‌పై మహిళల్లో అవగాహన పెంచేందుకు అక్టోబర్ నెలను బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన నెలగా నిర్వహిస్తున్నామని మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్ గైనకాల జిస్ట్ డా. శరణ్య తెలిపారు. ఈ సందర్భంగా డా.శరణ్య మాట్లాడుతూ బ్రెస్ట్ క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తిస్తే చికిత్స ద్వారా పూర్తిగా నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా, రొమ్ములో గడ్డ, ఆకారం లేదా పరిమాణంలో మార్పులు, చనుమొన నుంచి అసాధారణ స్రావం, చర్మంలో మార్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రతి మహిళ క్రమం తప్పకుండా బ్రెస్ట్ సెల్ఫ్ ఎగ్జామినేషన్ చేసుకోవడంతో పాటు, వయస్సు, వైద్యుల సూచన మేరకు అవసరమైన స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. కుటుంబంలో బ్రెస్ట్ క్యాన్సర్ చరిత్ర ఉన్న మహిళలు మరింత అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించాలని డా. శరణ్య సూచించారు. "అవగాహన -- ముందస్తు గుర్తింపు -- సకాలంలో చికిత్స.. బ్రెస్ట్ క్యాన్సర్‌పై పోరాటంలో ఇవే కీలకం" అని డా. శరణ్య పేర్కొన్నారు. మెడికవర్ హాస్పిటల్స్, నిజామాబాద్ మహిళల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన అవగాహన కార్యక్రమాలను కొనసాగిస్తుందని తెలిపారు



## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను బుధవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ వి.భుజంగరావు తో కలిసి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట అగ్నిమాపక శాఖ అధికారి శంకర్, ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్, విజయేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రాజంపేట్ ఏఈవో ఆత్మహత్య



రాజంపేట్, బతుకమ్మ :కామారెడ్డి జిల్లాలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన బుధవారం ఆలస్యంగా వెలుగు చూసింది. కామారెడ్డి జిల్లా రాజంపేట్ మండలం తలమడ్లకు చెందిన సావుసాని శ్యాంసుందర్ రెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో ఉరి వేసుకుని బలవన్మరనానికి పాల్పడ్డారు. శ్యాంసుందర్ రెడ్డి రాజంపేట్ మండలంలో వ్యవసాయ విస్తరణ అధికారిగా పని చేస్తున్నారు. ఉదయం డ్యూటీకి వెళ్తున్నానని శ్యాంసుందర్ రెడ్డి ఫోన్ కొద్ది నిమిషాలకే స్విచ్ఛాఫ్ రావడంతో తండ్రి కృష్ణారెడ్డితో పాటు కుటుంబ సభ్యులు అతని కోసం గాలించారు. వారి వ్యవసాయ క్షేత్రంలోనే ఉన్న రూంలో ఉరి వేసుకున్న విషయాన్ని గుర్తించారు. ఈ మేరకు రాజంపేట్ పోలీసులకు సమాచారం అందించారు.



## సెలవులో జిల్లా విద్యాశాఖాధికారి అశోక్



నిజామాబాద్, బతుకమ్మ :నిజామాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ సెలవులో వెళ్లారు. తిరిగి విధుల్లో చేరుతారా అనే సంశయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇంచార్జి గా తాత్కాలికంగా అసిస్టెంట్ కమిషనర్ బాలాజీ కి అప్పగించినట్టు తెలిసింది. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం నాడు జరిగిన పరిణామాల నేపథ్యంలో మనస్థాపం తోనే డిఈఓ సెలవులో వెళ్లినట్టు తెలిసింది. జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయూల ఎంపిక పై విమర్శలు వచ్చాయి. అంతేగాకుండా సర్వ శిక్ష అభియాన్ లో జరిగిన పనులపై అధికార యంత్రాంగం సీరియస్ గా ఉన్నట్టు తెలిసింది. ఇదే విషయం పై డిఈఓ పై బహిరంగంగా చేసిన వాఖ్యలు మనస్థాపం తోనే సెలవ్ పెట్టడానికి కారణం అని డైట్ కు తిరిగి పంపాలనీ కోరుతున్నట్టు తెలిసింది. త్వరలో నే రెగ్యులర్ అధికారికి ఇంచార్జి బాధ్యతలు అప్పగిస్తారు అని సమాచారం.

## విశాఖ బీచ్ లో స్నానానికి వెళ్లి యువకుడి మృతి

### నిజామాబాద్ నగర వాసిగా గుర్తింపు



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : స్నేహితులతో కలిసి బీచ్ కు వెళ్లిన యువకుడు స్నానానికి దిగి నీటమునిగి మ–తి చెందాడు. ఈ సంఘటన మంగళవారం విశాఖ బీచ్ లో జరిగింది. మృతుడిని నిజామాబాద్ నగరంలోని హమాల్ వాడిలోని మైసమ్మమందిరం ప్రాంతానికి చెందిన తమ్మిశెట్టి వికాస్ గా గుర్తించారు. హమాల్ వాడి కి చెందిన యువకుడు స్నేహితులతో కలిసి విశాఖకు వెళ్లినట్లు తెలిసింది. అక్కడ బీచ్ లో స్నానానికి దిగి గల్లంతు కాగా స్థానికులు కాపాడిన ప్రయోజనం లేకుండాపోయింది. వికాస్ మరణ వార్త తెలిసి హమాల్ వాడిలో విషాదచాయలు అలుముకున్నాయి.

# మత్తు పదార్థాల రవాణా విక్రయాలపై ఉక్కుపాదం మోపాలి

### ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి కలెక్టర్ తో కలిసి ఎక్సైజ్ అధికారులతో సమీక్ష

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా కొనసాగించాలని, అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఎక్సైజ్ తదితర శాఖల అధికారులతో ప్రభుత్వ సలహాదారు సమీక్ష జరిపారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకుని, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇటీవలి కాలంలో పల్లెల్లో గుడుంబా, నాటుసారా విక్రయాలు మళ్ళీ మొదలైనట్లు తెలుస్తోందని, ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే ఇలాంటి మత్తు పదార్థాల నిరోధానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. యువతను,విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తూ వారి భవిష్యత్తును అంధకారంగా మారుస్తున్న గంజాయి విక్రయాలపై గట్టి నిఘా ఉంచాలని సూచించారు.



ఎన్ ఫోర్సుమెంట్, ఎక్సైజ్ బృందాలు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని, ఎక్కడ కూడా మత్తు పదార్థాల జాడ కానరాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా కల్తీకల్లు విక్రయాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయాలన్నారు. ఎక్కడైనా కల్తీ కల్లు కారణంగా అవాంచనీయ ఘటనలు జరిగితే, అందుకు ఎక్సైజ్ అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. కల్తీ కల్లు తయారీ కోసం వినియోగిస్తున్న అల్ప్రాజోలం, డైజోఫాం, క్లోరోఫాం ఎక్కడి నుండి వస్తుంది, సరఫరాదారులు ఎవరు అనే మూలాలను అన్వేషించి, సూత్రధారు లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల ను రవాణా చేసే వారిని, వాటిని విక్రయిస్తున్న వారిని, వాటిని వినియోగిస్తున్న వారిని పక్కాగా గుర్తిస్తూ నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు. అవసరమైతే పోలీసు శాఖ సహకారం తీసుకోవాలని, జిల్లాలో ఎక్కడ కూడా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం, గుడుంబా, నాటుసారా వంటివి ఉనికిలో లేకుండా జిల్లాను మత్తు రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల దూరం లోపు సిగరెట్లు, గుట్కాలు వంటి విక్రయాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా రెవెన్యూ అధికారి గీత,ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీధర్, సూపరింటెండెంట్ నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక బహిష్కరణలపై రాష్ట్ర బీ.సీ కమిషన్ కు ఫిర్యాదులు







### విజ్ఞాపనలు సమర్పించిన బాధితులు

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : సామాజిక బహిష్కరణ ఉదంతాలపై తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ కు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ నేతృత్వంలో సభ్యులు తిరుమలగిరి సురేందర్, రాపోలు జయప్రకాశ్, బాలలక్ష్మిలతో కూడిన బృందం బుధవారం నిజామాబాద్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బాధితులతో భేటీ అయ్యింది. ఐ.డీ.ఓ.సీకి చేరుకున్న కమిషన్ ప్రతినిధులను కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ వి.భుజంగరావు తదితరులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సాంఘిక, కుల బహిష్కరణలకు గురైన బాధితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కమిషన్ చైర్మన్, సభ్యులకు లిఖితపూర్వ కంగా విజ్ఞాపనలు సమర్పించారు. బాధితులు నిర్భీతితో, స్వేచ్ఛగా వారి అభిప్రాయాలను వెల్లడించేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేశారు. దీంతో జిల్లాలోని ఆయా ప్రాంతాలలో గ్రామాభివృద్ధి కమిటీల పేరిట కొనసాగుతున్న అరాచకాల గురించి, సామాజిక బహిష్కరణ ఘటనలను బాధితులు కమిషన్ కు ఏకరువు పెట్టారు. బీసీ కుల సంఘాల నాయకులు, వివిధ వర్గాల వారు, ప్రజా సంఘాల ప్రతినిధులు సైతం హాజరై రాతపూర్వకంగా విజ్ఞాపనలు కమిషన్ కు అందిస్తూ మౌఖికంగా కూడా తమ అభిప్రాయాల ను వెల్లడించారు. సాంఘిక బహిష్కరణలపై ఫిర్యాదులు సమర్పించేం దుకు హాజరైన వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది.

# గోల్డెన్ అవర్‌లో స్పందిస్తే రోడ్డు ప్రమాద బాధితుల ప్రాణాలను కాపాడవచ్చు

### పోలీస్ కమీషనర్ సాయిచైతన్య వెల్లడి

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : ప్రతి నిమిషం ఒక ప్రాణాన్ని కాపాడగలదని, రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి గోల్డెన్ అవర్‌లో సరైన వైద్య సహాయం అందితే ప్రాణాపాయ పరిస్థితి నుంచి బయటపడే అవకాశం ఉంటుందని, అందువల్ల ప్రమాదం జరిగిన వెంటనే స్పందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం లేదా ఆలస్యం ఉండకూడదని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య అన్నారు. నిజామాబాదు పోలీస్ శాఖ సౌజన్యంతో సేవ్ లైఫ్ ఫౌండేషన్, వెర్టిస్ ఫౌండేషన్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో అవగాహన ,సమన్వయ కార్యక్రమం బుధవారం పోలీస్ కమాండ్ కంట్రోల్ హల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులకు ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర వైద్య సహాయం అందించి , గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి తరలించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడే విధంగా అత్యవసర సేవల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని సీపీ సూచించారు. రోడ్డు ప్రమాదాల జరిగిన సమయంలో చేపట్టాల్సిన తక్షణ చర్యలు , బాధితులకు అందించాల్సిన ప్రాథమిక






సహాయం , ప్రమాద స్థలం నుంచి ఆసుపత్రికి తరలించే ప్రక్రియ , వివిధ శాఖల మధ్య సమన్వయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను నియంత్రించడం, ప్రమాదంలో చిక్కుకున్న వారికి సహాయం చేయడం , 108, ఇతర అంబులెన్స్ సేవలకు సమాచారం అందించడం వంటి చర్యలను వేగంగా చేపట్టాలని అన్నారు. అదేవిధంగా , తీవ్ర ప్రమాదాల్లో వాహనాల్లో చిక్కుకున్న క్షతగాత్రులను బయటకు తీసుకురావడానికి ఫైర్ సర్వీస్ సిబ్బంది తక్షణమే స్పందించాలని , 108 అంబులెన్స్ సిబ్బంది అత్యవసర వైద్య సేవలు అందిస్తూ బాధితులను త్వరితగతిన ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ఆసుపత్రుల యాజమాన్యాలు, వైద్య సిబ్బంది కూడా రోడ్డు ప్రమాద బాధితులకు అత్యవసర చికిత్స అందించేందుకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సీపీ పేర్కొన్నారు. ప్రమాద బాధితుడు ఆసుపత్రికి చేరుకునే సమయాన్ని తగ్గించేందుకు పోలీస్ శాఖ--108--ఫైర్ సర్వీస్--అంబులెన్స్--ఆసుపత్రుల మధ్య నిరంతర సమన్వయం ఉండాలని సూచించారు. "ఈ కార్యక్రమంలో నిజామాబాదు ఆదనపు డీసీపీ (అడ్మిన్ ) ఎన్. శుభం ప్రకాష్ , నిజామాబాదు ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ , సేవ్ లైఫ్ ఫౌండేషన్ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ మహేష్ , సీఈవో ప్యూష్ తివారి , సిబ్బంది పాల్గొన్నారు.

## చాయ్ వాలా సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించిన టీఆర్ఎస్ నాయకులు



భీంగల్, బతుకమ్మ : భీంగల్ కు చెందిన పొలాస సుధాకర్ కుటుంబాన్ని టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏలేటి నవీన్ రెడ్డి, జిల్లా నాయకులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ సుధాకర్ ది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని, సుధాకర్ కుటుంబానికి రూ. 50లక్షల ఎక్స్ గ్రేషియా, ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ ఉద్యోగం ప్రకటించాలని డిమాండ్ చేశారు. సుధాకర్ మృతికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులను ప్రధాన కార్యదర్శి దొంత ప్రవీణ్, రూరల్ ఇంచార్జ్ నరేష్ నాయక్, టౌన్ ప్రెసిడెంట్ యెండల ప్రసాద్, సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాండ్లు, జిల్లా నాయకులు రజాక్, ప్రేమ్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, సంతోష్, ఆశిష్, సాయి నిఖిల్, వంశీ, నవీన్, శ్రీకాంత్, రాజన్న,శ్యామ్ తదితరులున్నారు

## ఇందల్వాయి గ్రామంలో చోరీ

### రెండు తూలాల బంగారం చోరీ



ఇందల్వాయి , బతుకమ్మ : ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇం దల్వాయి గ్రామంలో గుర్తుతెలియని దుండగులు తుమ్మల శివ ఇంట్లో చోరికి పాల్పడి బంగారం అభరణాలను దొంగలించారని ఎస్సై సుమ లత తెలిపారు. ఈ మేరకు ఎస్ఐ సుమలత సంఘటనా స్థలానికి చేరుకుని బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. దొంగతనం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి అనుమానితుల వివరాలను స్వీకరిం చా రు. పట్టపగలు గుర్తుతెలియనీ దుండగులు తుమ్మల శివ కుమార్ ఇంట్లో దొంగతనం చేసినట్లు తమకు ఫిర్యాదు అందిందని ఎస్ఐ సుమలత వివరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె వివరించారు.

## తెలుగు వెలుగు చంద్రశేఖర్‌కు సత్కారం

ఇందూర్, బతుకమ్మ : తెలుగు వెలుగు సంస్థకు చెందిన బొక్కసం చంద్రశేఖర్ ను త్రిల్లర్స్, విశ్వ తేజాస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జాదూ యుగంధర్ రంగనాథ్, ప్రముఖ సైకాలజిస్ట్ తిరునగల శ్రీహరితో కలిసి "కళా సామ్రాట్" బిరుదుతో ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రముఖ హరికథ బాగవతార్ చిరంజీవాచార్యులు ప్రము ఖ కుండలిని యోగి, తెలుగు పండిట్ బొడ్డు భరద్వాజ్, జనసేన సం తోష్, సిద్ధాంతి జనగామ చంద్రశేఖర శర్మతో పాటుగా డాన్సర్ హరీష్, సతీష్ పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో రంగనాథ్ మా ట్లాడుతూ 74 సంవత్సరాల వయసులో కూడా చంద్రశేఖర్ ఎంతో హుషారుగా వివిధ వివిధ రంగాలకు సంబంధించిన ఎంతోమంది ప్ర ముఖ కళాకా రులను ఇంతవరకు 4500 మందిని సత్కరించడం ఎంత గొప్ప విషయ మని, ఇప్పుడు వరకు చేసిన కార్యక్రమాలు అన్నిటికీ సంబంధించి ఒక సావనీరు ని ప్రింట్ చేస్తే అది భావితరాలకు మార్గదర్శకంగా ఉంటుం దని అన్నారు. అనంతరం శ్రీహరి మాట్లాడుతూ మేము చంద్రలాగా ఎంతో మంది కళాకారులను ప్రతి సంవత్సరం సత్కరిస్తూ వస్తున్నామని అన్నారు. అనంతరం వక్తలు చంద్ర గురించి మాట్లాడారు. చివర్లో చంద్ర మాట్లాడుతూ కళా సామ్రా ట్ బిరుదుతో రోజు సత్కరించటం నేను ఎన్నటికీ మరువలేనని జాదూరంగనాథ్ కి కృతజ్ఞతలు అన్నారు.



## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య



ఇందల్వాయి,బతుకమ్మ :ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని 44వ నెంబర్ జాతీయ రహదారిపై గంగారం తండా గ్రామ పంచాయతీ శివారులో యువకుడు మేదరి శ్రీకాంత్ (29) అనే యువకుడు తన సొంత ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినాడు, ఈ మేరకు స్థానికులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి గంగారాం తండా గ్రామపంచాయతీ కి చెందిన జనార్ధన్ కు ముగ్గురు కుమారులు ఉండగా నడిపి కుమారుడు శ్రీకాంత్ బుధవారం ఉదయం తన నివాస గృహంలో ఉరివేసుకొని ఆత్మహత్య కు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు, ఈ మేరకు మృతి పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది సంఘటన స్థలానికి స్థానికులు భారీ ఎత్తున చేరుకొని మృతదేహాన్ని తీసి భద్రపరి చినట్లు సమాచారం, విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతిపై వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం, ఈ మెదక్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది, మృతదేహానికి శవ పరీక్షలు నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుమలత తెలిపారు

# కల్లు దుకాణాల్లో అధిక ధరల వసూళ్లు





### -కల్తీ కల్లు విక్రయాల జోరు ప్రజల బేజారు..

### -రైతులు, పేద ప్రజల ఆవేదన

ఇందల్వాయి అక్టోబర్ 7 బతుకమ్మ ఇందల్వాయి మండలంలోని అన్ని గ్రామాలలో కల్తీకల్లు విక్రయాలు జోరందుకున్నాయి, కనివిని ఎరుగని రీతిలో ఇందల్వాయి మండలంలోని కల్తీ కల్లు వ్యాపారులు సిండికేట్ గా మరి కల్తీకలను అధిక ధరలకు విక్రయిస్తుంది. దీనిపై సంబంధిత ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇచ్చిన కనీసం స్పందించడం లేదని ఇందల్వాయి మండలానికి చెందిన కల్లు విక్రయాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,ఇందల్వాయి మండల కేంద్రంలోని కల్లు దుకాణాల్లో అధిక ధరలకు కల్లు విక్రయిస్తున్నారంటూ రైతులు, పేద ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజంతా కష్టపడి వచ్చిన కూలీలు, రైతులు సేదతీరేందుకు కల్లు దుకాణాలకు వస్తుండగా, నిర్ణయించిన ధరల కంటే అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. చెట్టు నుండి సేకరించిన కల్లును మాత్రమే విక్రయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టంగా పేర్కొన్న ప్పటికీ సంబంధిత అధికారులు వ్యాపారుల ముడుపులకు ఆశపడి కల్తీకల్లు విక్రయాలకు సహకారం అందిస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు, జిల్లా ఎక్సైజ్ కమిషనర్ అవినీతి ఆరోపణ కేసులో జైలు జీవితం గడుపుతున్న దృశ్యం ప్రజలకు సుపరిచితమే, అయినా ఎక్సైజ్ కమిషనర్ స్థాయి నుండి ఎస్సై స్థాయి కానిస్టేబుల్ స్థాయి వరకు అవినీతి ఉచ్చులో మునిగి తేలుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు,
రూ.10 ఉండాల్సిన సీసాను రూ.15కు విక్రయిస్తున్నారని పలువురు వినియోగదారులు వాపోతున్నారు. కల్లు దుకాణాల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా ధరలు పెంచి పేద ప్రజలను దోచుకుంటున్నారని వారు ఆరోపించారు.ఒకవైపు ప్రభుత్వం రైతులు, పేద ప్రజల సంక్షేమానికి చర్యలు తీసుకుంటుంటే, మరోవైపు కల్లు దుకాణాల్లో అధిక ధరల వసూళ్లతో ప్రజలపై భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ఎక్సైజ్ అధికారులు కల్లు దుకాణాలను



తనిఖీ చేసి, అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతులు, పేద ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ప్లాస్టిక్‌ను నిర్మూలిద్దాం - భూమాతను రక్షిద్దాం..

### – అంబం(ఆర్) గ్రామంలో ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : ప్లాస్టిక్ ను నిర్మూలిద్దాం.. భూమాతను రక్షిద్దామని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మూలించుదామని అంబం(ఆర్) గ్రామ సర్పంచ్ కుర్లెపు గంగాధర్ సూచించారు. రుద్రూర్ మండలంలోని అంబం (ఆర్) గ్రామంలో బుధవారం ప్లాస్టిక్ నిర్మూలన దిశగా గ్రామపంచాయతీ నుండి ప్రతి కిరణా షాపు, హోటల్లు, కల్లు దుకాణాలు, చికెన్ షాప్ లలో వారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం యుపిఎస్ పాఠశాల విద్యార్థులతో మానవహారంతో ప్లాస్టిక్ నివారణ గురించి, మత్తు పదార్థాల పై అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుర్లెపు గంగాధర్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ భూమిలో కరిగిపోకుండా పర్యావరణానికి నష్టం చేస్తుందని తెలిపారు. పర్యావరణంతో పాటు ప్రజలకు, మూగజీవాలకు ప్లాస్టిక్ కవర్లతో ముప్పు వాటిల్లుతుందని పేర్కొన్నారు. కావున ప్లాస్టిక్ కవర్లను నిషేధించి, పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు బడే రాము, క్యాషియర్ సగరల్లి పండరి, వార్డు సభ్యులు రామసాని సాయిలు, సుంచు జోష్ణ, గ్రామపంచాయతీ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బిచ్కుంద మండలంలో రెండు చోట్ల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం - ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు

బిచ్కుంద,బతుకమ్మ:రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంత్ రావు అన్నారు.బిచ్కుంద మండలంలోని శెట్లూర్ మరియు ఖత్ గాం గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు దళారులను నమ్మి మోసపోకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో శెట్లూర్ గ్రామ సర్పంచ్ లిశ్రీమతి రిహానా బేగం లి, ఖత్ గాం గ్రామ సర్పంచ్ లిశ్రీమతి రుక్మిణి లి, ఏపీఎం లిరవీందర్ లి, సీసీ లిమౌలానా లి, ఋూ లు లిమాధవ్ గారు, మౌనిక లి, వివిధ మహిళా సంఘాల సభ్యులు, గ్రామ రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జడ్పిహెచ్ఎస్ సుంకెట్ పాఠశాలకు కళాతోరణం భాహుకరణ




మోర్తాడ్, బతుకమ్మ మోర్తాడ్ మండలంలోని సుంకెట్ గ్రామంలో గల జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలకు కళాతోరణం భాహుకరణ చేయడం సంతోషకరమైన విషయమని మోర్తాడ్ విద్యాధికారి సమ్మిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన కళాతోరణాన్ని ప్రారంభించారు. అనంతరం పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు సంతోష్ కుమార్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ మాక్లూర్ వనజ, నర్సా గౌడ్ వారి మామ నర్స గౌడ్, పెద మామ హమ్మ గౌడ్ ల జ్ఞాపకార్థం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సుమారు రూ. 50, 000 విలువగల కళాతోరణం బహుకరించారని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం అమలు పై అవగాహన

### వ్యవసాయ అధికారి హరీష్ కుమార్

మోర్తాడ్, బతుకమ్మ రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సహజ పద్ధతులను అనుసరించడం ద్వారా నేల సారాన్ని పెంచి రైతులు ఆదాయాన్ని మెరుగుపరచవచ్చని వ్యవసాయ అధికారి హరీష్ కుమార్ అన్నారు.మోర్తాడ్ మండలంలోని శెట్ పల్లీ గ్రామంలోని గ్రామ పంచాయతీ భవనంలో బుధవారం ప్రకృతి వ్యవసాయం అమలు పై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత, జీవామృతం, బీజామృతం తయారీ విధానం, మల్చింగ్ పద్ధతులు, తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందే మార్గాలు, నేల ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు.రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సహజ పద్ధతులను అనుసరించడం ద్వారా నేల సారాన్ని పెంచి రైతుల ఆదాయాన్ని మెరుగుపరచవచ్చని తెలిపారు. రైతులు చీవీచీఖీ పథకం ద్వారా అందించే శిక్షణలు, సాంకేతిక సలహాలను వినియోగించుకోవాలని సూచించారు.





కార్యక్రమంలో రైతులు చురుకుగా పాలొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెగడ విజయ్ శెట్పల్లి వ్యవసాయ విస్తరణ అధికారిమహేష్, గ్రామ రైతులు మోహన్,అశోక్, నర్సయ్య, నరేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



భిక్కనూర్,బతుకమ్మ :భిక్కనూర్ మండలం జంగంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (గ్రాాజా) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని అన్నారు. పార్టీలకు అతీతంగా రైతులకు గ్రాాజా ద్వారా అందాల్సిన రుణాలు ఎరువులు విత్తనాలు సకాలంలో అందేలా నూతన పాలకవర్గం కృషి చేయాలని సూచించారు. సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నూతన గ్రాాజా చైర్మన్ గా యాదవ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయగా పాలకవర్గ సభ్యులు కూడా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం చైర్మన్ తో పాటు పాలకవర్గ సభ్యులను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఘనంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ గ్రంథాల చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్ మాజీ డిసిసిబి మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు దోమకొండ సర్పంచ్ ఐరన్ నరసయ్య శ్రీనివాస్ నరేందర్ రెడ్డి భీమ్ రెడ్డి గూడెం శ్రీనివాస్ రెడ్డి ఐరన్ సందీప్ సుధాకర్ రెడ్డి బల్యాల సుదర్శన్ సహకార సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## విలేజ్ కమిటీల ఆగడాలకు అడ్డుకట్ట వెయ్యండి

### బీసీలపై చూపుతున్న వివక్ష, సామాజిక బహిష్కరణలపై కఠిన చర్యలు చేపట్టండి

### టీబీఎస్ఎస్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ బత్తిని రమణాగౌడ్



నిజామాబాద్ ప్రతినిధి, బతుకమ్మ :గ్రామాల్లో సమపాలన నిర్వహిస్తున్న విల్లేజ్ డెవలప్మెంట్ కమిటీలు బీసీలపై వివక్ష చూపుతూ, వారిని సామాజిక బహిష్కరణలతో హింసిస్తూ రాజ్యాంగ హక్కులను కాలరస్తున్నారని అట్టి వీడీసీల ఆగడాలకు అడ్డుకట్టావేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ బత్తిని రమణాగౌడ్ బీసీ కమిషన్ చైర్మన్ ను కోరారు. ఈ మేరకు ఆయన డిస్ట్రిక్ట్ కమిటీతో కలిసి బీసీ కమిషన్ చైర్మన్ కు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు ఈ గ్రామ కమిటీల ఆగడాలు మితిమీరుతున్నాయని, తద్వారా సామాన్య, పేద వెనుకబడిన వర్గాల వారికి వేధింపులు పెరుగుతున్నాయన్నారు. రాజ్యాంగాన్ని చేతు లోకి తీసుకొని వారి నిర్ణయాలే శాసనాలు అని జరిమానాలు, సామాజిక బహిష్కరణలకు పాల్పడుతూ సామాన్యులను భయభ్రాం తులకు గురించేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో విల్లేజ్ డెవలప్మెంట్ కమిటీలు కాస్త వారి శాసనాలు, ఆగడాలతో గ్రామ దౌర్జన్య కమిటీలుగా మారాయని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి నియంత సమపాలనను గ్రామాల్లో నిర్వహిస్తున్న ఈ వీడీసీలపై కఠిన చర్యలు చేపట్టానికి కమిషన్ చైర్మన్, మెంబర్ లను కోరారు. ఆయన వెంట తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ జనరల్ సెక్రటరీ నారాగౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షులు నర్సింలు గౌడ్ లు ఉన్నారు.

# కారేపల్లి శివారులో గుర్తు తెలియని శవం





భీమ్ గల్, బతుకమ్మ :మండలంలోని కారేపల్లి గ్రామ శివారులోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ (40 ఖూ) సమీపంలో, బీటీ రోడ్డు పక్కన బుధవారం ఓ గుర్తు తెలియని శవం లభ్యమైనట్లు ఎస్సై శంకర్ తెలిపారు. కారేపల్లి శివారులో మగవ్యక్తి మృతదేహం ఉన్నట్లు సమాచారం రాగా, వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా, సుమారు 40 నుండి 50 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని పురుషుడి మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో లభించినట్లు తెలిపారు..మృతుడు నలుపు-తెలుపు డిజైన్ గల షర్ట్, బ్రౌన్ కలర్ 3/4 ప్యాంట్, తెలుపు రంగు బనియన్, ఆకుపచ్చ రంగు ఫుల్ డ్రాయర్ ధరించి ఉన్నట్లు, శవం పక్కనే మూడు బెడ్‌షీట్లు కూడా ఉన్నట్లు వివరించారు. ఈ వ్యక్తి సుమారు 4 నుండి 5 రోజుల క్రితం మరణించి ఉండవచ్చనని ఎస్సై తెలిపారు. కారేపల్లి పంచాయతీ కార్యదర్శి మేడిపల్లి అజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

మృతుడిని ఎవరైనా గుర్తించినట్లయితే భీమ్ గల్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని, 8712659866 నంబర్ కు కాల్ చేయాలని కోరారు.

## సిద్దాపూర్‌లో ఎండిన వరి పంటలపై మోరిల్ శ్రీనివాస్ ఆవేదన..

### - మాజీమంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లిన బాన్సువాడ రైతులు...



రుద్రూర్ (వర్ని), బతుకమ్మ న్యూస్ : బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని వర్ని మండలం సిద్దాపూర్ గ్రామంలో ఎండిపోయిన వరి పంటలను ప్రముఖ వ్యాపారవేత్త మోరిల్ శ్రీనివాస్ రెండు రోజుల క్రితం పరిశీలించారు. నీటి కొరతతో పంటలు ఎండిపోవడంతో తీవ్రంగా నష్టపోయిన రైతుల పరిస్థితిని ఆయన స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమ పంటల పరిస్థితి, సాగునీటి సమస్యలు, పెట్టుబడులు నష్టపోయిన తీరును మోరిల్ శ్రీనివాస్‌కు వివరించారు. రైతుల ఆవేదనను ప్రత్యక్షంగా తెలుసుకున్న ఆయన, వారి సమస్యలను మాజీ మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. రైతులకు అండగా నిలిచి, ఎండిపోయిన పంటల నష్టం పై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకునేలా సమస్యను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. రైతుల కష్టాలను ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో మోరిల్ శ్రీనివాస్ చొరవ చూపడంపై స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# వేల్పూర్ వీడీసీని రద్దు చేయండి..

### బీసీ కమీషన్ చైర్మన్‌కు నాయి బ్రాహ్మణ సేవా సంఘం వినతి

వేల్పూర్,బతుకమ్మ :వేల్పూర్ మండల కేంద్రంలోని గ్రామ అభివృద్ధి కమిటీ (వీడీసీ ) పెద్దమనుషులు తమను గత కొంతకాలంగా వివిధ వీధాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, నాయిబ్రాహ్మణులను అనేక ఆంక్షలతో వేడుస్తున్నారని అలాంటి ఈ వీడీసీని రద్దు చేయాలని మండల కేంద్రం నాయి బ్రాహ్మణ సేవాసంఘం బీసీ కమిషన్ చైర్మన్ ను కోరింది. వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ భవనంలో జరిగిన బీసీ కమీషన్ సమావేశంలో జిల్లా కలెక్టర్, బీసీ కమీషన్ చైర్మన్ కు వారు వినతిపత్రం అందజేశారు. సంఘం అధ్యక్షులు యం. జనార్ధన్, ఉపాధ్యక్షులు యం. సురేష్, కోశాధికారి వి. అన్వేష్ ఆధ్వర్యంలో అందజేసిన ఈ వినతిపత్రంలో వీడీసీకి చెందిన పెద్దమనుషులు తాము నిర్ణయించిన రేటుకే పని చేయాలని తమపై ఒత్తిడి చేస్తున్నారని, అంతేకాకుండా వారు నిర్ణయించిన రేటుకే ఇనాము తీసుకోవాలని కూడా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తమ సంఘం గ్రామంలోని అన్ని కార్యక్రమాలు, పనులలో వీడీసీ కి సహకరిస్తూనే ఉందని, అయినప్పటికీ తమ సంఘం పట్ల ఎటువంటి న్యాయం చేయకుండా తమ సమస్యలను పట్టించుకోవడం లేదని తెలిపారు. గ్రామంలో అనేక కులాలు, సంఘాలు ఉన్నప్పటికీ వీడీసీ వారు కేవలం 18 కులాల సభ్యులు మాత్రమే వీడీసీ లో ఉండాలని శాశ్వత తీర్మానం చేసినట్లు తెలియజేస్తున్నారని, దీనికి సంబంధించిన తీర్మానం పెద్ద ఉత్తర రిజిస్టర్ లో నమోదు చేసి ఉన్నట్లు తెలిసిందని పేర్కొన్నారు. గతంలో తమను గ్రామ బహిష్కరణ చేయడం జరిగిందని, దానిని తాము వ్యతిరేకించడంతో 13-09-2013 తేదీన తమ సంఘానికి రూ. 27,000/- జరిమానా విధించారని, ఆ డబ్బును తాము కట్టడం జరిగిన కానీ వారు తాము చెప్పిన రేటుకే పని చేయాలని, వారు చెప్పినట్లే వినాలని తమపై ఆంక్షలు విధిస్తూ మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు వాపోయారు. పై విషయాలను పరిశీలించి, వీడీసీ ఒత్తిళ్లు, అన్యాయమైన ఆంక్షలను తొలగించే విధంగా తగిన చర్యలు తీసుకొని, వీడీసీ లను రద్దు చేసి తమ సమస్యను పరిష్కరించాలని బీసీ కమిషన్ కమిషన్ సంఘం కోరింది.



## అత్యాచారం కేసులో ఒకరికి జీవితఖైదు

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ : మహిళపై అత్యాచారం చేసిన ఆరెపల్లి సాయిలుకు జీవితఖైదు విదిస్తూ నిజామాబాద్ నాల్గవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి దారావత్ దుర్గా ప్రసాద్ బుధవారం తీర్పు చెప్పారు.తీర్పులోని వివరాలు ఆర్మూర్ డివిజన్ పరిధిలోని ఒక గ్రామానికి చెందిన మహిళతో ఆరేపల్లి సాయిలుకు వ్యక్తిగత పరిచయం ఏర్పడింది. బతుకు తెరువు కోసం ఆమె భర్త దుబాయి దేశంకు వెళ్లగా పిల్లలతో కలిసి ఉండేది. ఆమె ఒంటరిగా ఉండడాన్ని ఆసరాగా తీసుకున్న సాయిలు ఆమెపై పలుమార్లు అత్యాచారం జరిపినట్లు తెలిపారు. ఆమె పిర్యాదుతో ప్రాథమిక విచారణ నివేదికను రూపొందించిన ఏర్గట్ల పోలీసులు తదనంతర నేర విచారణను భీంగల్ సిఐకు అప్పగించారు. బాధిత మహిళ సాక్ష్యాన్ని ఇతరుల సాక్ష్యాలను నమోదు చేసి పూర్తి నేర విచారణ అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. అభియోగ పత్రం అదారంగా నేర న్యాయ విచారణ నిర్వహించిన జడ్జి దుర్గా ప్రసాద్ ముద్దాయి సాయిలు పై అత్యాచార అభియోగం రుజువు అయినట్లు నిర్ధారించారు. మహిళపై అత్యాచారం చేసినందున జీవిత కారాగార శిక్షతో పాటు ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

# వీడీసీ రుగ్మతకు అడ్డుకట్ట అవసరం

నిజామాబాద్ , బతుకమ్మ : దశాబ్దాల కాలంగా పాతుకుపోయిన విలేజ్ డెవలప్ మెంట్ అరాచకాల రుగ్మతను దూరం చేయకపోతే భవిష్యత్తులో ఈ జాడ్యం మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ ఆవేదన వెలిబుచ్చారు. జిల్లాలోని ఏర్గట్ల మండలం తాళ్ళరాంపూర్ లో వీడీసీ 30 గౌడ కుటుంబాలను, 10 ఎస్సీ కుటుంబాలను సాంఘిక బహిష్కరణ చేసిన విషయంపై వచ్చిన ఫిర్యాదులను తెలుసుకుని పరిష్కరించడానికి రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ బుధవారం తాళ్ళరాంపూర్ లో క్షేత్రస్థాయి పర్యటన చేశారు. జిల్లాలో సామాజిక బహిష్కరణ సంఘటనలపై బాధితులను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకునేందుకు రాష్ట్ర బీ.సీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ నేతృత్వంలో సభ్యులు తిరుమలగిరి సురేందర్, రాపోలు జయప్రకాశ్, బాలలక్ష్మిలతో కూడిన బృందం బుధవారం నిజామాబాద్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బాధితులతో భేటీ అయ్యింది. ఆయా గ్రామాలకు చెందిన సుమారు 90 మంది బాధితులు కమిషన్ ప్రతినిధులను కలిసి తమ ఆవేదనను వ్యక్తపరుస్తూ లిఖితపూర్వకంగా అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో అరాచకాలకు పాల్పడుతూఅనాగరికంగా వ్యవహరించే గ్రామ అభివృద్ధి కమిటీల ఆగడాలను ఎంతమాత్రం ఉపేక్షించకూడదని స్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత కూడా ఇంకనూ పలు గ్రామాలలో సామాజిక బహిష్కరణలు, జరిమానాల పేరుతో సామాన్య ప్రజానీకాన్ని వేధింపులకు గురి చేయడం శోచనీయమన్నారు. ఈ జాడ్యాన్ని రూపుమాపేందుకు చట్టాలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని దిశానిర్దేశం చేశారు. అనంతరం కమిషన్ చైర్మన్, సభ్యులు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి రెవెన్యూ, పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామ బహిష్కరణ ఉదంతాలు



చోటుచేసుకున్న ప్రాంతాల అధికారులతో క్షేత్రస్థాయిలో చోటుచేసుకున్న పరిస్థితుల గురించి, వీ.డీ.సీలపై చేపట్టిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. చట్టాన్ని అతిక్రమిస్తూ అరాచకాలకు పాల్పడే కమిటీలపై కఠిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ జి.నిరంజన్ సూచించారు. గ్రామాల అభివృద్ధి కోసం కమిటీలను ఏర్పాటు చేసుకోవడాన్ని తాము తప్పు పట్టడం లేదని, అయితే వీ.డీ.సీల ముసుగులో అమాయక ప్రజలను బహిష్కరణలు, జరిమానాలు విధించడాన్ని ఉపేక్షించే పరిస్థితి లేదన్నారు.

. . . బాధితుల బాధలు కన్నీళ్ళు తెప్పించాయి

తమను కలిసి ఆవేదన వెలిబుచ్చిన బాధితుల బాధలు కన్నీళ్లు తెప్పించాయని రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ ఆవేదన వెలిబుచ్చారు. ఈ వైఖరిలో మార్పు తెచ్చేందుకు అధికారులు సమిష్టిగా, అంకితభావంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వీ.డీ.సీలు చట్ట పరిధిలో పని చేసేలా క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పర్యవేక్షణ చేయాలని, దీనికోసం అదనపు కలెక్టర్, పోలీసు,రెవెన్యూ అధికారులతో ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేయాలని జిల్లా యంత్రాంగానికి ప్రతిపాదించారు. వీ.డీ.సీల అనైతిక చర్యలతో ఇబ్బందులకు గురి అయ్యే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చొరవ చూపాలన్నారు. అవసరమైతే వారికి జిల్లా యంత్రాంగం ద్వారా ఉచిత న్యాయ సహాయం అందించేలా ఏర్పాట్లు చేయాలని, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించేందుకు కళా బృందాల ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.వీ.డీ.సీలు చట్టానికి లోబడి పని చేసేలా, పౌరుల హక్కులు పూర్తి స్థాయిలో పరిరక్షించబడేలా, గ్రామగ్రామాన ప్రజల్లో అవగాహన పెంపొందించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు.

. . . త్వరలో అమలులోకి బీ.సీ ప్రొటెక్షన్ యాక్టు

ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ చట్టం తరహాలోనే వెనుకబడిన తరగతుల వారి కోసం తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే బీ.సీ ప్రొటెక్షన్ యాక్టును అమలులోకి తేనుందని బీ.సీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ వెల్లడించారు. ఈ చట్టం అమలు చేయాల్సిన ఆవశ్యకత గురించి బీ.సీ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన రూపంలో సమగ్ర నివేదిక సమర్పించిందని అన్నారు. బీ.సీ ప్రొటెక్షన్ యాక్టు అమలు పట్ల ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉందని, త్వరలోనే ఇది అమలులోకి రానుందని ఆశాభావం వెలిబుచ్చారు.

. . . జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో వీడీసీల ఆగడాలపై పటిష్ట చర్యలు

జిల్లాలో సామాజిక బహిష్కరణలు వంటి రుగ్మతలను అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కమిషన్ చేసిన సూచనలను అమలు చేస్తూ, అరాచకాలకు పాల్పడే వీ.డీ.సీల ఆగడాలకు ముకుతాడు వేస్తామని స్పష్టం చేశారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, అదనపు డీ.సీ.పీ శు భం నగ్రాలే, డీ.ఆర్.ఓ గీత, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, నిజామాబాద్, ఆర్మూర్ ఏ.సీ.పీలు ప్రకాశ్ యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, బీ.సీ కమిషన్ అధికారులు సునీత, ఇర్ఫాన్, సతీష్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి సాయికుమార్, పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 183 నివాసాలకు అటవీ శాఖ నోటీసులు

అయితే ఆ సమయంలో ఆ ప్రాంతం అటవి శివారు ప్రాంతం కావడంతో చాలా మంది పట్టాదారులు అక్కడ నివాసం ఉండకపోవడంతో అవి అన్యాక్రాంతమయ్యాయి. కొందరు కబ్జాదారులు వాటిని కబ్జా చేసుకుని నిర్మాణాలు చేశారు. దాని తర్వాత ఉన్న అటవి భూమిలోకి చొచ్చుకెళ్లి ఏకంగా గుట్టల్లో రాళ్ళు,రప్పలు ఉన్న ప్రాంతాల్లో ఇళ్ళ నిర్మాణాలు చేసుకున్నారు. అప్పటికే ఆర్ఎఫ్ అని బౌండరీలతో సరిహద్దులను నిర్మించినా వాటిని దాటుకుని కబ్జాలు, నిర్మాణాలు చేపట్టారు. దాంతో అటవి శాఖ వాటిని తొలగించాలని నోటీసులు జారీ చేయడం కలకలం రేపింది. నిజామాబాద్ నార్త్ రేంజ్ అటవి అధికారులు గత నాలుగు రోజులుగా ఇళ్ళు ఇళ్ళు తిరిగి నోటీసులు అందజేయడం పేదళ్ళో ఆందోళనకు కారణమైంది. ప్రధానంగా ఆనాడు అప్పటి ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన భూములతో పాటు కబ్జా భూముల్లో కష్టాలకు ఓర్చి కట్టుకుని గూడులను కూల్చివేసే విధంగా నోటీసులు జారీ చేయడం కలకలం రేపింది. దాంతో స్థానిక లీడర్లకు ఈ విషయంపై మొర పెట్టుకున్నారు. కానీ సంబంధిత ఇళ్ళ నిర్మాణం, రిజర్వు ఫారెస్టు ప్రాంతంలో ఉండడంతో అది అటవీ శాఖకు మాత్రమే హక్కులున్నాయని వారు చేతులెత్తేశారు. ఈ విషయంలో నిజామాబాద్ నార్త్ రేంజ్ అటవీ శాఖాధికారి సంజయ్ గౌడ్ మాట్లాడుతూ రిజర్వు ఫారెస్టు ప్రాంతంలో 50 గజాల చొప్పున తాత్కాలిక నివాసాలను నిర్మించుకున్న వారికి నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. దానికి వారు వారం రోజుల్లో సమాదానం ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. అటవి భూములు దాదాపు 8.24 ఎకరాల అటవీ భూమిలో నిర్మాణాలు ఉన్నట్లు గుర్తించి నోటీసులు జారీ చేశాం. వారం రోజుల తర్వాత నోటీసుల స్పందనపై జిల్లా అటవీ శాఖాధికారి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.

# రుమాటిక్ హార్ట్ డిసీజ్ అంటే ఏమిటి.. గొంతు ఇన్‌ఫెక్షన్‌కు దీనికి ఏమిటి సంబంధం..?

భారత్‌లో గుండె కవాటాల వ్యాధుల పరిస్థితి పాశ్చాత్య దేశాలతో పోలిస్తే భిన్నంగా ఉంది. వృద్ధాప్యంలో గుండె కవాటాలు అరిగిపోవడం అక్కడ ప్రధాన కారణంగా కనిపిస్తే, భారత్‌లో చిన్నతనంలో వచ్చిన గొంతు ఇన్‌ఫెక్షన్‌కు సరైన చికిత్స అందకపోవడం వల్ల వచ్చే రుమాటిక్ హార్ట్ డిసీజ్ (ఆర్‌హెచ్‌డీ) ముఖ్య కారణంగా ఉంది. ఈ వ్యాధి కారణంగా గుండె కవాటాలు దెబ్బతిని, కొన్నేళ్ల తర్వాత గుండె పనితీరుపై ప్రభావం చూపుతాయి. భారత్‌లో ప్రతి వెయ్యి మందిలో 1.5 నుంచి 2 మందికి ఈ వ్యాధి ఉన్నట్లు అంచనా. మొత్తం మీద 20 నుంచి 25 లక్షల మంది ఈ సమస్యతో బాధపడుతున్నట్లు అంచనాలు ఉన్నాయి. ఒక్క ఏడాదిలోనే సుమారు 88,674 మంది ఈ వ్యాధి కారణంగా ప్రాణాలు కోల్పోతున్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.

## నాలుగు కవాటాలు కీలకం..

గుండెలో రక్తం సరైన దిశలో ప్రవహించేందుకు నాలుగు కవాటాలు కీలకంగా పనిచేస్తాయి. వీటిలో ఏదైనా కవాటం పూర్తిగా తెరుచుకోకపోతే దాన్ని స్టెనోసిస్ అంటారు. సరిగ్గా మూసుకోకపోతే రక్తం వెనక్కి ప్రవహించే పరిస్థితిని రెగర్జిటేషన్ అంటారు. ఈ రెండు పరిస్థితుల్లోనూ గుండెపై అదనపు భారం పడుతుంది. రుమాటిక్ హార్ట్ డిసీజ్‌లో మైట్రల్ కవాటం ఎక్కువగా ప్రభావితమవుతుంది. సుమారు 65 నుంచి 70 శాతం కేసుల్లో ఈ కవాటానికే సమస్య వస్తుంది. ఆ తర్వాత 20 నుంచి 25 శాతం కేసుల్లో ఏఆర్టిక్ కవాటం, సుమారు 10 శాతం కేసుల్లో ట్రైకస్పిడ్ కవాటం ప్రభావితమవుతాయి. చిన్నతనంలో వచ్చిన గొంతు ఇన్‌ఫెక్షన్ సాధారణ సమస్యగానే భావించి నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ నష్టం క్రమంగా సంవత్సరాల పాటు కొనసాగుతుంది.

## లక్షణాలు ఎలా ఉంటాయి..

ఈ వ్యాధి లక్షణాలు మొదట్లో సాధారణ సమస్యల మాదిరిగానే కనిపించడంతో చాలామంది వాటిని పట్టించుకోరు. మెట్లు ఎక్కడం, రోజువారీ పనులు చేయడం వంటి సాధారణ కార్యకలాపాల్లోనే కొత్తగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం, విశ్రాంతి తీసుకున్నా తగని అలసట, ఛాతిలో నొప్పి లేదా అసౌకర్యం, గుండె వేగంగా లేదా క్రమం తప్పినట్లు కొట్టుకోవడం, కాళ్లు, పాదాలు లేదా పొట్ట భాగంలో వాపు వంటి లక్షణాలు కనిపిస్తాయి.

# రోజూ 6 గంటల కన్నా తక్కువగా నిద్రిస్తున్నారా..

### అయితే జాగ్రత్త.. నిపుణుల హెచ్చరిక..



రోజూ తగినంత నిద్రపోవడం శరీరానికి విశ్రాంతిని ఇవ్వడమే కాకుం డా గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలోనూ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే పని, సామాజిక బాధ్యతలు, ఎక్కువ సమయం తెరల ముందు గడపడం వంటి కారణాలతో చాలామంది నిద్రకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదు. ముఖ్యంగా రోజూ ఆరు గంటల కంటే తక్కువ సమయం నిద్రపోవడం అలవాటుగా మారితే, ఉదయం అలసటగా ఉండడమే కాకుం డా కాలక్రమేణా గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంటుంది. తగినంత నిద్రలో ఉన్నప్పుడు గుండె వేగం, రక్తపోటు తగ్గుతాయి. దీంతో గుండె, రక్తనాళాలకు విశ్రాంతి లభిస్తుంది. నిద్ర తగ్గినప్పుడు ఈ విశ్రాంతి సమయం తగ్గి రక్తపోటు పెరగడంతో పాటు శరీరాన్ని అప్రమత్తంగా ఉంచే సానుభూతి నాడీ వ్యవస్థ అధికంగా పనిచేస్తుంది.

అనేక సమస్యలు..

నిద్రలేమి ప్రభావం కేవలం అధిక రక్తపోటుకే పరిమితం కాదు. ఆకలి, రక్తంలో చక్కెర స్థాయిలు, జీవక్రియను నియంత్రించే హార్మోన్ల సమతుల్యతకూ నిద్ర ముఖ్యమే. తగినంత నిద్రపోని వారిలో అధిక కేలరీలు ఉండే ఆహారాలపై కోరిక పెరుగుతుంది. వ్యాయామం చేయాలనే ఉత్సాహం కూడా తగ్గుతుంది. ఈ పరిస్థితులు దీర్ఘకాలంలో శరీర బరువు పెరగడం, ఊబకాయం, రక్తంలో చక్కెర నియంత్రణ సరిగా లేకపోవడం వంటి సమస్యలకు దారితీస్తుంది. ఇవన్నీ గుండె సంబంధిత వ్యాధులకు ప్రధాన ప్రమాద కారకాలుగా మారుతాయి. అయితే ఒక్కరోజు నిద్ర సరిగా లేకపోవడం, ప్రతిరోజూ ఐదు లేదా ఆరు గంటలకే పరిమితమవడం ఒకే రకమైన ప్రభావాన్ని చూపవు. నిద్రలేమి రోజువారీ జీవితంలో అలవాటుగా మారినప్పుడే దీర్ఘకాలిక ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

నిద్ర నాణ్యత ముఖ్యం..

నిద్ర ఎంతసేపు పడుతున్నామన్నదే కాకుండా, నిద్ర నాణ్యత కూడా అంతే ముఖ్యం. ఏడు లేదా ఎనిమిది గంటలు నిద్రపోయినా శ్వాస సంబంధిత సమస్యలు, తరచూ నిద్ర మేల్కొనడం, ఒత్తిడి, కొన్ని మందుల దుష్ప్రభావాలు లేదా ఇతర ఆరోగ్య సమస్యల కారణంగా నిద్ర నాణ్యత తగ్గుతుంది. అందువల్ల తగినంత సమయం నిద్రపోయినా విశ్రాంతి లభించకపోతే దాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. నిద్రపోయేందుకు తరచూ ఇబ్బంది పడడం, రాత్రివేళ పదేపదే మేల్కొనడం లేదా పగటిపూట అధిక నిద్రమత్తు ఉండడం వంటి సమస్యలు కొనసాగితే వైద్యులను సంప్రదించడం అవసరం. సమస్యకు కారణమయ్యే ఇతర ఆరోగ్య పరిస్థితులను గుర్తించడం కూడా ముఖ్యమే.

జీవగడియారం సరిగ్గా ఉండాలి..

నిద్రను మెరుగుపరచుకోవడానికి ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, ఒకే సమయానికి మేల్కొనడం ద్వారా శరీర జీవ గడియారాన్ని క్రమబద్ధీకరించుకోవచ్చు. సాయంత్రం తర్వాత కెఫీన్‌కు దూరంగా ఉండడం, నిద్రకు ముందు ఎక్కువగా తినకపోవడం, మద్యం వినియోగాన్ని తగ్గించడం, పడకగదిలో అనవసరమైన ఆటంకాలను తొలగించడం ఉపయోగకరంగా ఉంటుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి నాణ్యమైన నిద్రతోపాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, బరువును నియంత్రించుకోవడం, రక్తపోటు, రక్తంలో చక్కెరను అదుపులో ఉంచడం, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండడం కూడా అవసరం. నిద్రలోనూ గుండె నిరంతరం పనిచేస్తూనే ఉన్నప్పటికీ, ఆ సమయంలో లభించే విశ్రాంతి గుండెకు ఎంతో అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.